భారతీయ భాషా సంస్థ

(విద్యా మంత్రిత్వశాఖ, ఉన్నత విద్య, భారత ప్రభుత్వం)

మానస గంగోత్రి, మైసూరు-570006

F.No. CESCT/రిక్రూట్‌మెంట్/2022 తేది:28.12.2022

**Revised: 06.01.2023**

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం కొరకు ప్రాజెక్ట్ సిబ్బంది రిక్రూట్‌మెంట్

పత్రికా ప్రకటన

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు, భారతీయ భాషా సంస్థ, మైసూరు, భారత ప్రభుత్వం వారు కింద పేర్కొన్న తెలుగు కేంద్రంలో **తాత్కాలిక పద్ధతిన** విద్యాత్మక, పరిపాలన ఉద్యోగాల కోసం దరఖాస్తులు కోరడమైంది.

భారత ప్రభుత్వం భారతీయ భాషా సంస్థ, మైసూరు వారి ఆధ్వర్యంలోనెల్లూరులో నడుస్తున్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం వివిధ పథకాలు, కార్యక్రమాలనునిర్వహిస్తోంది. అందులో భాగంగా పరిశోధన, దృశ్యీకరణ, పరివ్యాప్తి, ప్రాచీన తెలుగులో కోర్సులను నిర్వహిస్తోంది. ఈ కేంద్రం భారతదేశంలోని, వివిధ రాష్ట్రాలు తెలుగు భాషకు సంబంధించి నిర్వహిస్తున్న సంస్థలతోపాటు ప్రపంచంలోని సంస్థలతోను విద్యాత్మక ఒప్పందాలను చేసుకొని సమన్వయంతో తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తోంది.

| క్రమ. సంఖ్య | ఉద్యోగం పేరు | ఖాళీల సంఖ్య | నెలకు నిర్ణీత గౌరవవేతనం |
|---|---|---|---|
| | **విద్యాత్మక ఉద్యోగాలు** | | |
| 1 | సీనియర్ ఫెలో(విద్యాత్మక) | 04 | రూ.41000/- |
| 2 | సీనియర్ ఫెలో(సాంకేతిక )★ | 01 | రూ.41000/- |
| 3 | అసోసియేట్ ఫెలో(విద్యాత్మక) | 04 | రూ.37000/- |
| 4 | అసోసియేట్ ఫెలో(అనువాదకులు) | 01 | రూ.37000/- |
| | **పరిపాలన ఉద్యోగాలు** | | |
| 5 | ఆఫీసు సూపరిండెంట్ | 01 | రూ.37800/- |
| 6 | జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ | 01 | రూ.37800/- |
| 7 | ఉన్నత స్థాయి క్లర్క్★ | 01 | రూ.27,200/-★ |
| 8 | దిగువ స్థాయి క్లర్క్ | 01 | రూ.21,200/- |

★ నంబర్ 03 నియమనిబంధనలను చూడండి.

**విద్యాత్మక పదవులు:**

**విద్యాత్మక పదవులు సీనియర్ ఫెలో / అసోసియేట్ ఫెలో నిబంధనలు:**

1. పరిశోధన పదవీకాలం 12 నెలలు (10+2). ఫెలో వార్షిక నివేదికను బట్టి సంస్థ అభీష్టం మేరకు వారి పదవి కాలాన్ని పొడిగించడమవుతుంది.

2. **పరిశోధన పరిధి/పరిశోధన అంశాలు:** భాషాశాస్త్రం, సాహిత్యం, ఎపిగ్రఫీ, వ్యాకరణం, అనువాదం,చరిత్ర, సామాజిక శాస్త్రం, ఆంత్రోపాలజీ, ఆర్కియాలజీ, మాన్యుస్క్రిప్టాలజీ మొదలైనవి.

3. పరిశోధన అంశానికి సంబంధించిన సారాంశం ఆధారంగా దరఖాస్తు చేసిన అభ్యర్థుల తుది ఎంపిక రూపొందించడమవుతుంది.

4. తుది జాబితాలో ఎంపికైన అభ్యర్థులు మౌఖిక పరీక్షకు అర్హులవుతారు.

5. మౌఖిక పరీక్షలో ఎంపికైన అభ్యర్థులు వెంటనే పరిశోధన పనిని చేపట్టడానికి సిద్ధంగా ఉండాలి.

6. అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ అంశాలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. కాని ప్రతి అంశానికి సంబంధించిన పరిశోధన సారాంశాన్ని తప్పకుండా సమర్పించాలి.

**7. పరిశోధన అంశానికి సంబంధించిన సారాంశం*జతచేయని* దరఖాస్తులు, ఇతర ధ్రువీకరణ పత్రాలు తిరస్కరించబడతాయి.**

8. ఎంపికైన అభ్యర్థులు కేంద్రం యొక్క నియమనిబంధనలకు లోబడి పనిచేయాల్సి ఉంటుంది. సంస్థ ఆస్తులకు ఫెలోస్ నష్టం కలిగిస్తేసంస్థ మార్గదర్శకాల ప్రకారంనష్టపరిహారాన్ని వసూలు చేసే అధికారం సంస్థ కలిగివుంటుంది.

సీనియర్ ఫెలో (సాంకేతిక) నిబంధనలు:

1. అభ్యర్థి సంస్థ కి అవసరమైన వెబ్‌సైట్‌ను సృష్టించడం / నిర్వహించడం/ డేటాను అప్‌లోడ్ చేయడం, వెబ్‌సైట్‌కు సంబంధించిన సమస్యలతోపాటు ఇతర సాంకేతిక సమస్యలను సకాలంలో పరిష్కరించగలగాలి.
2. సంబంధిత రంగంలో అవసరమైన అర్హత మరియు అనుభవం కలిగి ఉండాలి.
3. తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి ఉండాలి (తెలుగు చదవడం, రాయడం, సంభాషించడం , తెలుగు టైపింగ్ మొదలైనవి)

**సీనియర్ ఫెలో &అసోసియేట్ ఫెలో విధులు మరియు బాధ్యతలు:**

1. మౌఖిక పరీక్షలో ఎంపికైన అభ్యర్థులు తమకు కేటాయించిన పరిశోధన ప్రాజెక్టు/పరిశోధన అంశాలపై వెంటనే పనిని మొదలుపెట్టాలి.

2. సీనియర్ ఫెలో &అసోసియేట్ ఫెలో నిపుణుల కమిటీ/ప్రాజెక్ట్ డైరెక్టర్ మార్గదర్శకత్వంలో తమకు కేటాయించిన పరిశోధన ప్రాజెక్టు / పరిశోధన అంశంపై పరిశోధన చేయాలి.

3. సీనియర్ ఫెలో &అసోసియేట్ ఫెలో చేపట్టిన ప్రాజెక్టు పురోగతిని నిపుణు /ప్రాజెక్ట్ డైరెక్టర్ నిశితంగా పరిశీలించి, అంచనా వేస్తారు. వీరికి కేటాయించిన ప్రాజెక్టు నెలవారీ నివేదిక పురోగతిపై నిపుణుడు/ ప్రాజెక్టు డైరెక్టర్ సంతృప్తిఆధారంగా గౌరవ వేతనం చెల్లించడమవుతుంది.

4. సీనియర్ ఫెలో, అసోసియేట్ ఫెలోలు తమకుకేటాయించిన పరిశోధన పనిని స్వతంత్రంగా కొనసాగించాలి.వీరి పురోగతిని ప్రాజెక్ట్ డైరెక్టర్ / నిపుణుల కమిటీ నెలవారీ / త్రైమాసిక ప్రాతిపదికన ధ్రువీకరించాలి.

5. సీనియర్ ఫెలో, అసోసియేట్ ఫెలోలు తమ నెలవారీ పురోగతి నివేదికను ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు సమర్పించాలి.

6. ప్రాజెక్ట్ డైరెక్టర్ నెలవారీ ప్రోగ్రెస్ రిపోర్టును ఆమోదించిన తర్వాత మాత్రమే నెలవారీ గౌరవ వేతనం చెల్లించడమవుతుంది.

7. ఫెలోస్ సమర్పించినత్రైమాసిక నివేదికలను నిపుణుల కమిటీ సమీక్షించడమవుతుంది.

8. మొత్తం ప్రాజెక్టును కేటాయించిన సమయం 10+2 నెలలలోపు పూర్తి చేయాలి. 12వ నెల చివరిలో తుది పరిశోధన నివేదికను సమర్పించాలి.

అసోసియేట్ ఫెలో (అనువాదకుడు):

1. తెలుగు నుండి ఆంగ్లం లేదా హిందీకి అనువదించగలిగే సామర్థ్యం ఉండాలి.

అసోసియేట్ ఫెలో (టెక్నికల్)

1. అధికారులు అప్పగించిన పనిని స్వతంత్రంగా నిర్వహించగల సామర్థ్యం ఉండాలి.

**నియమనిబంధనలు:**

01. భారత ప్రభుత్వం ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో (CESCT) కావలసిన సిబ్బంది నియామకాలను తాత్కాలిక పద్ధతిన భర్తీ చేస్తుంది.

02. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం (CESCT)ప్రాజెక్ట్ సిబ్బందిని నియమించే అధికారం భారతీయ భాషా సంస్థ, డైరెక్టర్‌కు ఉంది.ఫెలోస్ పరిశోధన సంతృప్తికరంగా లేదని తెలినా,వారి ప్రవర్తన సరిగా లేదని తెలినా, నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు గుర్తించినా వారినితొలగించే అధికారండైరెక్టర్‌కిఉంటుంది.

03. ఉన్నత స్థాయి క్లర్క్(UDC) భారతీయ భాషా సంస్థ,మైసూరులో విధులు నిర్వహించవలసి ఉంటుంది.

04. పరిపాలన సిబ్బంది పదవీకాలం ప్రారంభంలో ఒక సంవత్సరం పాటు ఉంటుంది. ప్రతి సంవత్సరం పనితీరు సమీక్ష ఆధారంగా పొడిగించబడుతుంది.

05. ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తును ప్రాజెక్టు సారాంశం మరియు ఎన్‌క్లోజర్‌తో పాటు ఆన్‌లైన్ అప్లికేషన్ పోర్టల్‌లో https://apply.ciil.orgలో సమర్పించాలి.

06. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలువడే ప్రముఖ తెలుగు/ఆంగ్ల దినపత్రికలలో ఈ ప్రకటన (నోటిఫికేషన్) ప్రచురించబడిన తేదీ నుండి 21రోజుల లోపల దరఖాస్తులు స్వీకరించబడుతాయి.

07. గడువు తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు.

08. దరఖాస్తు/లను ఆమోదించే లేదా తిరస్కరించే హక్కు భారతీయ భాషా సంస్థకు ఉంటుంది.ఈ విషయంలో సంస్థ నిర్ణయమే తుది నిర్ణయం.

09. అర్హులైన అభ్యర్థుల విషయంలో అర్హతలకు సంబంధించి పోస్టుల సంఖ్యను పెంచడానికి / తగ్గించడానికి / రద్దు చేయడానికి / సడలింపు చేయడానికి భారతీయ భాషా సంస్థ హక్కును కలిగి ఉంది.

10. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను, గడువు తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను తిరస్కరించబడుతాయి.

11. ఉద్యోగాలలో ఉన్నవారు తప్పనిసరిగా పూర్తి చేసిన దరఖాస్తులను వారు పనిచేస్తున్న సంస్థ అధిపతిధ్రువీకరణతో పంపాలి. ఇలాంటి దరఖాస్తు దారులు ముందస్తు ప్రతిని (Advance Copy)దిగువ సంతకం చేసిన వారి చిరునామాకుగడువు తేదీలోగా చేరుకునేట్టుపంపాలి.

12. అర్హులైన అభ్యర్థులు మౌఖిక పరీక్షకు హాజరైనందుకు ఎలాంటి ప్రయాణ, దిన భత్యాలు(TA/DA)చెల్లించబడవు.

13. దరఖాస్తునుhttps://apply.ciil.org లోఉన్న ఆన్‌లైన్ అప్లికేషన్ పోర్టల్‌లో దరఖాస్తును సమర్పించాలి

14. అభ్యర్థి ఎంపిక లేదా ఇతరత్రా విషయాలకు సంబంధించినిర్ణయం తీసుకునే అధికారం సంబంధిత అధికారికి(Competent Authority) మాత్రమే ఉంటుంది. ఆయన నిర్ణయమే అంతిమం.

15. ఎవరైతే "మార్చి 8, 2022 నాటి మా మునుపటి నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారో వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు."

**పని చేసే స్థలం:**ఎంపికైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో & కర్నాటక రాష్ట్రంలోని మైసూరులో పని చేయవలసి ఉంటుంది.

**పైన పేర్కొన్న అన్ని స్థానాల ఎంపిక కోసం మౌఖిక పరీక్ష నిర్వహించే స్థలం మరియు తేదీలు:**

అర్హులైన అభ్యర్థులకు తర్వాత తెలియజేయబడుతుంది.

| క్రమ సంఖ్య | ఉద్యోగం పేరు | ఖాళీల సంఖ్య | నెలవారి పారితోషికం (ఏకమొత్తం) Rs. | వయసు పరిమితి | విద్యార్హతలు&కావలసిన ఇతర అర్హతలు | |
|---|---|---|---|---|---|---|
| | | | విద్యాత్మక పదవులు | | | |
| 1 | సీనియర్ ఫెలో | 04 | 41,000 | వయస్సు 60 సంవత్సరాలలోపు ఉండాలి. | *విద్యార్హతలు:* తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి అంశాల్లో పిహెచ్.డి. పట్టా కలిగి | **అనుభవం:** 1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | ఉండాలి.భాషాశాస్త్ర సంబంధిత తెలుగు భాషలోగుర్తింపు పొందినవిశ్వవిద్యాలయం నుండి స్నాతకోత్తర స్థాయిలో కనీసం 55% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. | కళాశాల లేదా సంస్థలో కనీసం 05 సంవత్సరాల బోధన, పరిశోధన అనుభవం ఉండాలి.<br>2) కనీసం 10 ప్రచురణలు ప్రముఖ పత్రికల్లో ముద్రించి ఉండాలి. ప్రాచీన తెలుగు భాషా సాహిత్యాల్లో05 పరిశోధనవ్యాసాలు ఉండాలి.<br>3) కంప్యూటర్లో పని చేసే పరిజ్ఞానం ఉండాలి.<br>4) క్షేత్ర పర్యటన అనుభవం కలిగి ఉండాలి. |
| 2 | సీనియర్ ఫెలో★(సాంకేతికత) | 01 | 41,000 | వయస్సు 40 సంవత్సరాలలోపు ఉండాలి | *విద్యార్హతలు:*<br>బి.టెక్/ఎం.టెక్/ఎం.సి.ఎ. లేదా సమానమైన కంప్యూటర్ సైన్స్ లేదా ఎలక్ట్రానిక్స్ అంశంలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉండాలి.<br>***అవసరమైన అర్హతలు:***<br>***1)వెబ్ అభివృద్ధిలో అనుభవం***<br>***2)సి ఎం ఎస్, డేటాబేస్ నిర్వహణలో అనుభవం***<br>***3)నాయకత్వ లక్షణాలు, ఇచ్చిన పని నిర్వహణలో తగిన సమయంలో నిర్ణయం తీసుకొనే సామర్థ్యం ఉండాలి.*** | అనుభవం:<br>1) *వెబ్* అభివృద్ధిలో అనుభవం లేదా డేటా (పిహెచ్ పి/మైసిక్యు ఎల్/హెచ్ టి ఎం ఎల్–సిఎస్ ఎస్/జావా స్క్రిప్ట్ స్టాక్)<br>2)హిందీ, ఆంగ్ల భాషలలో సమాచారం ఇవ్వగలిగే భాషా సామర్థ్యం ఉండాలి.<br>3)తెలుగులో**మాట్లాడ గలిగి ఉండాలి.** |
| 3 | అసోసియేట్ ఫెలో | 04 | 37,000 | 55 సంవత్సరాలలోపు ఉండాలి. | *విద్యార్హతలు:*<br>తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి అంశాల్లో పిహెచ్.డి. పట్టా కలిగి ఉండాలి.<br>భాషాశాస్త్ర సంబంధిత తెలుగు భాషలో గుర్తింపు పొందిన | **అనుభవం:**<br>1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా కళాశాల లేదా సంస్థలో కనీసం 03 సంవత్సరాల బోధన, పరిశోధన |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | విశ్వవిద్యాలయం నుండి స్నాతకోత్తర స్థాయిలో కనీసం 55% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. | అనుభవంఉండాలి.<br>2) కనీసం 05 ప్రచురణలు ప్రముఖ పత్రికల్లో ముద్రించి ఉండాలి. ప్రాచీన తెలుగు భాషా సాహిత్యాల్లో03 పరిశోధనవ్యాసాలు ఉండాలి.<br>3) కంప్యూటర్లో పని చేసే పరిజ్ఞానం ఉండాలి.<br>4) క్షేత్ర పర్యటన అనుభవం కలిగి ఉండాలి. |
| 4 | అసోసియేట్ ఫెలో(అనువాదకుడు) | 01 | 37,000 | 55 సంవత్సరాలలోపు ఉండాలి. | *విద్యార్హతలు:*<br>ఇంగ్లీషు/*హిందీ/భాషాశాస్త్రం/తెలుగులో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి.*<br>*అవసరమైన అర్హతలు:*<br>1)పరిశోధనలో, అనువాదంలో కొంత అనుభవం ఉండాలి<br>2) కంప్యూటర్ లో పనిచేసే సామర్థ్యం ఉండాలి (తెలుగు/*ఇంగ్లీషు/హిందీ భాషల్లో వేగంగా టైపు చెయ్యగలగాలి)* | **అనుభవం:**<br>1)తెలుగు నుండి ఆంగ్లం లేదా హిందీ భాషలలోకి విద్యాత్మక విషయాలను అనువాదం చేయగలిగిన అనుభవం ఉండాలి<br>2) హిందీ/*ఇంగ్లీషు భాషలలో మాట్లాడగలిగి ఉండాలి.* |
| **పరిపాలన పదవులు** | | | | | | |
| 5 | ఆఫీసు సూపరిండెంట్ | 01 | 37,800 | 45 సంవత్సరాలలోపు ఉండాలి.<br>ప్రభుత్వ/ప్రభుత్వ అనుబంధ/స్వయం ప్రతిపత్తి/ PSU సంస్థల్లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగుల విషయంలోఈ ఉద్యోగంకొరకు వారి | 1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉండాలి.<br>2) ఏదైనా కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయం / స్వయంప్రతిపత్తి సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం,ఎస్టాబ్లిస్మెంట్/అకౌంట్స్లో అవగాహన ఉండాలి. | 1) కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలపై అవగాహన కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | వయోపరిమితి 62 సంవత్సరాల వరకు సడలించబడుతుంది. | 3)కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి | |
| 6 | జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ | 01 | 37,800 | 45 సంవత్సరాలలోపు ఉండాలి. ప్రభుత్వ/ప్రభుత్వ అనుబంధ/స్వయం ప్రతిపత్తి/PSUసంస్థల్లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగుల విషయంలోఈ ఉద్యోగంకొరకు వారి వయోపరిమితి 62 సంవత్సరాల వరకు సడలించబడుతుంది. | 1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉండాలి.<br>2) ఏదైనా కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయం / స్వయంప్రతిపత్తి సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం,ఎస్టాబ్లిస్మెంట్/అకౌంట్స్లో అవగాహన ఉండాలి.<br>3)కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి | 1) కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలపై అవగాహన కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుంది |
| 7 | ఉన్నత స్థాయి క్లర్క్(UDC)★ | 01 | 27,200 | 45 సంవత్సరాలలోపు ఉండాలి. | *విద్యార్హతలు:*<br>1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉండాలి.<br>2) అకౌంట్స్/ఎస్టాబ్లిస్మెంట్లో క్లర్క్గా/ అసిస్టెంట్గా 05 సంవత్సరాలు పని చేసిన అనుభవం ఉండాలి.<br>3) కంప్యూటర్లో ఇంగ్లీష్ &తెలుగు టైపింగ్లో ప్రావీణ్యం కలిగి ఉండాలి.<br>4) MS వర్డ్, ఎక్సెల్, స్ప్రెడ్ షీట్ మొదలైన కంప్యూటర్ ప్యాకేజీలలో పనిచేసిన అనుభవం ఉండాలి. | దీనికి సమానమైన సామార్థ్యంతో కనీసం 3-5 ఏళ్ల అనుభవం ఉంటే ప్రాధాన్యం ఇవ్వడమతుంది. |
| 8 | దిగువస్థాయి క్లర్క్(LDC) | 01 | 21,200 /- | 40 సంవత్సరాలలోపు ఉండాలి. | *విద్యార్హతలు:*<br>1) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉండాలి.<br>2) అకౌంట్స్/ఎస్టాబ్లిస్మెంట్లో క్లర్క్గా/ అసిస్టెంట్గా 02 | దీనికి సమానమైన సామార్థ్యంతో కనీసం 1-2 ఏళ్ల అనుభవం ఉంటే ప్రాధాన్యం ఇవ్వడమతుంది. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | సంవత్సరాలు పని చేసిన అనుభవం ఉండాలి.<br>3) కంప్యూటర్‌లో ఇంగ్లీష్ &తెలుగు టైపింగ్‌లో ప్రావీణ్యం ఉండాలి.<br>4) MS వర్డ్, ఎక్సెల్, స్ప్రెడ్ షీట్ మొదలైన కంప్యూటర్ ప్యాకేజీలలో పనిచేసిన అనుభవం ఉండాలి. | |

★నంబర్ 03లోనినియమనిబంధనలు చూడండి (భారతీయ భాషా సంస్థ, మైసూరులో పని చేయవలసి ఉంటుంది).